ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను సత్కరించిన సభ్యులు

రంగారెడ్డినగర్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి చెన్నారెడ్డినగర్‌లో ఆదివారం నిర్వహించిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ని శాలువాతో సత్కరించారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అంతకుముందు ఉదయం నుంచే స్వామి వారికి అభిషేకాలు, ఆకు పూజ తదితర కార్యక్రమాలు చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి



కార్పొరేటర్ తారాచంద్రారెడ్డిని సత్కరిస్తున్న కాలనీ వాసులు

కుత్బుల్లాపూర్: డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని జీడిమెట్ల కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి అన్నారు. బృందావన్‌కాలనీ (ఎంఎన్‌నగర్ ఆర్య సమాజ్) వద్ద సీసీ రోడ్డును ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు తారాచంద్రారెడ్డిని సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇప్పటికే చాలా ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ లైన్లు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి, అశోక్‌గౌడ్, మేక ఉమా, సురేందర్‌రెడ్డి, యూనీస్, ప్రభాకర్ రెడ్డి, చక్రి, నాగేశ్వర్ రావు, విశ్వరుపా చారి, నవీన్‌రెడ్డి, మన్మద్‌రెడ్డి, తక్దీర్, కృష్ణమూర్తి, కూన మహేశ్‌గౌడ్, మానస్, మహేశ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి



ర్యాలీ తీస్తున్న బీజేపీ నాయకులు

నిజాంపేట్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని మేడ్చల్ జిల్లా బీజేపీ కన్వీనర్ ఎస్.మల్లారెడ్డి అన్నారు. కార్పొరేషన్‌లో ఆదివారం నిర్వహించిన త్రివర్ణ జెండా ర్యాలీని ఆయన ప్రారంభించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బెజేపీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్, కార్పొరేటర్ రావుల శేషగిరి, నాయకులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ప్రతాప్

రంగారెడ్డినగర్: నందానగర్‌లోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ డీసీసీ ప్రెసిడెంట్ కె.ఎం.ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కృపతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు హరిబాబు, ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, సంక్షేమ సంఘం అధ్యక్షుడు కార్తీక్ గౌడ్, శంకర్, దాసు, కృష్ణ, సురేశ్, సాయి కిరణ్‌గౌడ్, రాజుగౌడ్, లక్ష్మణ్, భాగ్య, లక్ష్మి, ప్రభ, మల్లమ్మ పాల్గొన్నారు.

చింతల్ డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం

చింతల్: చింతల్ డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం ఆదివారం అధ్యక్షుడు పత్తి సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ హాజరై మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతి కార్యకర్తకూ పార్టీ అండగా ఉంటుందని, ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఐక్యంగా పనిచేస్తూ భవిష్యత్‌లో చింతల్ డివిజన్‌లోనూ బీజేపీ జెండాను ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భానుచందర్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ సెక్రెటరీ సంతోష్ గుప్తా, మన్యం కుమార్, యాది లాల్, అసెంబ్లీ ఓబీసీ మోర్చా కో కన్వీనర్ ఆదిత్య, అసెంబ్లీ ఓబీసీ మోర్చా మాజీ కో.కన్వీనర్ రాము, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రజిత రెడ్డి, హేమ, బీజేవైఎం అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ నరేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు తులసీరామ్, వెంకటేశ్, గౌరయ్య, శ్రీనివాస్ గౌడ్, మాణిక్ రెడ్డి పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



వేదికపై 2005-06 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

చింతల్: కుత్బుల్లాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో 2005–06 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి గురువులతో కలిసి నృత్యాలు చేస్తూ సరదాగా గడిపారు. ఉపాధ్యాయులు ప్లోరాష్, మహాలక్ష్మి, రూపారాణి, రేణుక, పరిమళ, విజయ, చంద్రశేఖర్, బ్రహ్మయ్య, వెంకటయ్యను సత్కరించారు. వినయ్, వంశీ, సతీశ్, శివ, రామ్, ఉపేందర్, ప్రసాద్, దీప, సువర్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఖాళీల భర్తీకి చర్యలు

మంత్రి సీతక్క ప్రకటనతో మహిళా,శిశు సంక్షేమశాఖ కసరత్తు

- టీచర్, హెల్పర్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులు
- గ్రేటర్ సహా శివారు జిల్లాల్లో 331 ఖాళీలు
- టీచర్లు, ఆయాల కొరతతో గర్భిణులు, చిన్నారులకు తప్పని వెతలు



గ్రేటర్‌తో సహా శివారు జిల్లాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీగా టీచర్, ఆయాల పోస్టులను భర్తీ చేసేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. అంగన్‌వాడీల్లో ఏళ్లుగా ఖాళీగా ఉన్న పోస్టులతో గర్భిణులు, చిన్నారులకు వెతలే మిగులుతున్నాయి. ఖాళీగా ఉన్న టీచర్లు, హెల్పర్స్ (ఆయా) పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని సంబంధిత మహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క ఇటీవల చేసిన ప్రకటనతో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

సాక్షి, సిటీబ్యూరో



● అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతో పాటు గర్భిణులు, చిన్నారుల వెతలు తీర్చుతామని ప్రభుత్వం పేర్కొనడంతో పాటు.. కేంద్రాలకు పంపిణీ చేస్తున్న గుడ్లు ఇతర పౌష్టికాహారంపై సంబంధిత అధికార యంత్రాంగం సీరియస్‌గా వ్యవహరిస్తోంది.

పరిమాణం తగ్గితే వెనక్కే..

తక్కువ పరిమాణం ఉన్న గుడ్లు పంపిణీ చేస్తే వాటిని అధికారులు వెంటనే వెనక్కి పంపిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్ (ఆయా) పోస్టుల కోసం గతంలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వాటి పరిశీలన కూడా పూర్తయ్యింది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురు చూస్తోంది.

విధుల నిర్వహణలో వీరే కీలకం..

అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య, ఆరోగ్య రక్షణతో పాటు గర్భిణులు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యానికి ఆరోగ్యలక్ష్మి పథకం అమలు వంటి విధులు నిర్వహణలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పాత్ర కీలకంగా ఉంటుంది.

1 నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులు ..

ఒకటి నుంచి ఆరేళ్లలోపు పిల్లలు అంగన్‌వాడీ సెంటర్లకు వస్తారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు కలిసి పిల్లలను ఇళ్ల వద్ద నుంచి తీసుకుస్తారు. పిల్లల చేతులు కడగడం, ఉడికించిన కోడి గుడ్లు ఇవ్వడం, అవి తిన్న తర్వాత వండిన పౌష్టికాహారం పెట్టడం వంటి విధులను వారు నిర్వహిస్తారు. పసిపిల్లలు కావడంతో వారి వ్యక్తిగత శుభ్రత విషయంలో హెల్పర్లు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కొందరు పిల్లలు రెండుకు వెళ్తే కూడా వారిని కడిగి తుడిచి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. పిల్లలకు చెమటలు పట్టి ఏడుస్తూ దిక్కులు చూస్తున్నప్పుడు వారిని సముదాయించాల్సిన పనులు కూడా హెల్పర్లు నిర్వహిస్తారు.

జిల్లా	అంగన్వాడీ కేంద్రాలు	లబ్ధిదారుల సంఖ్య	ఖాళీ పోస్టులు
హైదరాబాద్	914	1,19,800	167
మేడ్చల్	793	95,017	124
రంగారెడ్డి	1600	1,78,797	40
మొత్తం	3,306	3,43,694	331

కేంద్రాల్లో ఖాళీలు ఇలా..

గ్రేటర్‌తో సహా శివారు జిల్లాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్ పోస్టులు ఈ విధంగా ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మొత్తం పోస్టులు 167 ఖాళీగా ఉండగా.. అందులో టీచర్ పోస్టులు 42, హెల్పర్లు 125 ఉన్నాయి.

- మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో 124 పోస్టులు ఖాళీగా ఉండగా.. ఇందులో 21 టీచర్లు, 103 హెల్పర్ పోస్టులు ఉన్నాయి.
- రంగారెడ్డి జిల్లాలో 40 పోస్టులు ఖాళీగా ఉండగా.. ఇందులో టీచర్ పోస్టులు 8 , హెల్పర్ పోస్టులు 32 ఖాళీలు ఏర్పడ్డాయి.
- గ్రేటర్‌తో సహా శివారు మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్, హెల్పర్ పోస్టుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి

దుండిగల్: పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని మేడ్చల్ జిల్లా బీజేపీ కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి అన్నారు. గండిమైసమ్మలోని పార్టీ కార్యాలయంలో దుండిగల్ మున్సిపల్ అధ్యక్షుడు ఆనబోయిన మల్లేశ్‌యాదవ్ అధ్యక్షతన ఆదివారం మున్సిపల్ కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 15న ఇంటింటిపై జాతీయ జెండా ఎగురవేసేలా కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యకర్తల కృషితోనే మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుందని, భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు శ్యాంరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు విఘ్నేష్, గిరివర్ధన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, దుండిగల్ మున్సిపల్ నాయకులు శ్రీశైలంయాదవ్, ఆకుల విజయ్, కౌన్సిలర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌యాదవ్, నరసింహచారి, రోజా, సీతారామిరెడ్డి, వంశీ, లక్ష్మారెడ్డి, యశ్వంత్, నవీన్, చిన్న పాల్గొన్నారు.

దుర్గామైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



విరాళం అందజేస్తున్న దుండిగల్ మాజీ సర్పంచ్ గణేశ్

దుండిగల్: దుండిగల్ తండా–1లో శ్రీరేణుకా ఎల్లమ్మ సహిత శ్రీదుర్గామైసమ్మ ఆలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేశ్ నూతనంగా నిర్మించిన ఆలయాన్ని సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తనవంతుగా రూ.50,116 ల విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో దొంతి మహేశ్‌ముదిరాజ్, సిరగల్ల బాబు, ఆలయ కమిటీ సభ్యులు దేవిసింగ్ వెంకటేశ్‌నాయక్, భీంసింగ్ వాసునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ ఎన్నిక



కట్టా కుమారిని సత్కరిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

రంగారెడ్డినగర్: కుత్బుల్లాపూర్ లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్‌గా రంగారెడ్డినగర్ డివిజన్ ఆదర్శనగర్‌కు చెందిన కట్టా కుమారిని ఎన్నుకున్నారు. హెచ్ఎంటీ మాక్స్ విజన్ హైస్కూల్‌లో మేడ్చల్ జిల్లా లయన్స్‌క్లబ్ వీసీ ఓబుల్‌రెడ్డి, లయన్ వీజీ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో చేపట్టనున్న సామాజిక సేవా కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కె.జయరాం, డి.సత్యనారాయణ, కట్టా రామచందర్‌నాయుడు, విశాల్, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో వస్తున్న మహిళలు

ఆలయ వార్షికోత్సవ వేడుకలు

దుండిగల్: దుండిగల్ మున్సిపల్ పరిధి భౌరంపేట్‌లోని శ్రీబంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. త్రిశక్తి పీఠాధిపతి శృక్తానంద గిరిస్వామి, ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో తరలివచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేడుకల్లో స్థానిక కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వివేకానంద్



అలంకరణలో బంగారు మైసమ్మ అమ్మవారు

దేవమ్మ బస్తీలో అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట డివిజన్ దేవమ్మ బస్తీలో బోనాల ఉత్సవాల సందర్భంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన ఒడిబియ్యంతో ఆదివారం అన్నదాన నిర్వహించారు. బీఆర్ఎస్ యువ నాయకుడు కొలుకుల జైహింద్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగరాజు, మహేందర్‌గౌడ్, రాములు, కిట్టు, సత్యరాజు, మైలారం రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

సుభాష్‌నగర్: సీఎంఆర్ హాస్పిటల్ సౌజన్యంతో ఈ నెల 13న సూరారం కాలనీలోని శ్రీకల్యాణ సీతారామాంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే శిబిరంలో డయాబెటీస్, బీపీ, కీళ్లనొప్పులు, పంటి, కంటి పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేయనున్నట్లు, అదేవిధంగా అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయిస్తామని వారు పేర్కొన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి



మల్లారెడ్డి, ఉప కమిషనర్ గాజులరామారం సర్కిల్

కుత్బుల్లాపూర్: దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. ప్రజలు తమ ఇంట్లోని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చిత్తరిక్షా కార్మికుడికి అందించాలన్నారు. వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, పార్కు స్థలాల కబ్జాకు గురికాకుండా సంక్షేమ సంఘాలు కూడా చొరవ తీసుకోవాలని కోరారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో సుమారు రూ. 40 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పన్నుల ముందస్తు చెల్లింపులో భాగంగా ఎర్లీ బర్డ్‌కు విశేష స్పందన వచ్చిందని తెలిపారు. సీజనల్‌వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం ఎంటామాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం డ్రై డే–డ్రైడేతో దోమల నివారణకు ఆయా కాలనీల్లో ఫాగింగ్ చేపడుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చొరవ తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ మనుగడకు ట్యాక్స్ చెల్లింపులు ముఖ్యమని పెండింగ్ లేకుండా చెల్లించాలని కోరారు. అలాగే కొత్త ఇంటి నంబర్లతో పాటు పాత ఇంటి వాటిని సైతం రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

అవార్డు, ప్రశంసా పత్రం అందజేత



అవార్డు అందుకుంటున్న క్యాపిటల్ విద్యా సంస్థల డైరెక్టర్ హేమలత

రంగారెడ్డినగర్: క్యాపిటల్ విద్యా సంస్థల డైరెక్టర్ తాటిచర్ల హేమలత రాణిరుద్రమదేవి లెజెండరీ అవార్డును అందుకున్నారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నగరంలోని రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజమ్మ చేతుల మీదుగా హేమలత అవార్డుతో పాటు ప్రశంసా పత్రం స్వీకరించారు. తక్కువ ఫీజులతో ఉత్తమ విద్యనందించడంతో పాటు విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందేలా శిక్షణ ఇస్తున్నందుకు అవార్డును బహుకరించారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, దేవజ్ఞ శర్మ, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



కొలను హన్మంత్‌రెడ్డితో మాజీ ఎమ్మెల్యేలు



తొట్టెల ఊరేగింపు ..

బాచుపల్లిలో బోనాల సందడి



నిజాంపేట్: బాచుపల్లిలో ఆదివారం శ్రావణ మాస బోనాల సందడి నెలకొన్నది. భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయానికి వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే వివేకానంద్, మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలంగౌడ్, మైనంపల్లి హన్మంత్‌రావు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కొలను గోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు కాసాని సుధాకర్, ఆగం పాండు, చిట్ల దివాకర్ తదితరులు పూజాల్లో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు, స్థానిక నాయకులు శాలువాలతో సన్మానించారు.

కాసాని వీరేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు..

బోనాల సందర్భంగా యేటా కాసాని వీరేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపును నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన తొట్టెల ఊరేగింపు సైతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అలాగా కళాకారుల నృత్యులు, ఫలహారబండి ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.



పూజల్లో మాజీ ఎమ్మెల్యేలు శ్రీశైలం గౌడ్, హన్మంత్‌రావు



తొట్టెల ఊరేగింపులో కాసాని వీరేశ్, కార్పొరేటర్లు